సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

# ప్రజల అస్త్రం

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 299 పేజీలు: 6 గురువారం 13 -3-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

మహిళాసాధికారిత

## టిడిపి పేటెంట్

ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట

విద్యాఉద్యోగాల్లో 33శాతం రిర్వేషన్లు మా ఘనతే

తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు

డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు

మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎంచంద్రబాబు

అమరావతి: తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..

2లో

## త్రిభాషా సూత్రం ముమ్మాటికీ సమ్మతమే



ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది

ఎంపి సుధామూర్తి స్పష్టీకరణ

న్యూఢిల్లీ:జాతీయ విద్యా విధానం లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర వివాదం కొనసాగుతున్న తరుణంలో రాజ్యసభ ఎంసి సుధామూర్తి

2లో

## చేసిందంతా విక్రాంత్‌రెడ్డే

కాకినాడ సీ పోర్టు 'డీల్'లో సూత్రధారి

సీ పోర్టు వ్యవహారాన్ని ఆది నుంచి అంతిమం వరకు విక్రాంత్‌రెడ్డే నడిపించారని కేవీ రావు మా కామన్ ఫ్రెండ్స్‌కు చెప్పారు. ఇదే విషయాన్ని సీఐడీకి వివరించాను. వైవీ సుబ్బారెడ్డి కుమారుడిగా విక్రాంత్‌రెడ్డి నాకు తెలుసు" విజయసాయిరెడ్డి




2లో

## నిరంతరం ప్రజలతోనే..



'వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్'గా వైఎస్సార్‌సీపీ: వైఎస్ జగన్

పార్టీ ఎప్పుడూ ప్రజలకు అండగా నిలబడుతుంది

జనం గొంతుకై నిలుస్తుంది

మళ్లీ వచ్చేది మనమే... మన పార్టీనే

పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన వైఎస్ జగన్

అమరావతి: వైఎస్సార్ సీపీ.. వాయిస్ ఆఫ్ వాయిస్ లెస్ (నోరు లేని ప్రజల గొంతుక)గా ఉంటుందని పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ జగన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వైఎస్సార్ సీపీని స్థాపించి 15 ఏళ్లు అవుతోంది. పార్టీ పుట్టింది కష్టాల్లో నుంచి.. ఈ ప్రయాణంలో ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారి తరపున వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్‌గా ప్రతి అడుగులోనూ పోరాటం చేస్తూ వస్తోంది. మనం ప్రతిపక్షంలో కూర్చోవడం కొత్త కాదు. ఈ 15 ఏళ్ల ప్రయాణంలో పదేళ్లు మనం ప్రతిపక్షంలోనే

- మిగతా 2వ పేజీలో



## బీఆర్ఎస్‌లా కుంభకోణాలు ఎవరూ చేయలేదు..

ప్రతిపక్షాల ఆరోపణలు, లేవనెత్తే అంశాలను దీటుగా ఎదుర్కోవాలి

సీఎల్పీ భేటీలో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్

ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే వాటిని ప్రస్తావించి ఎదురుదాడి చేయాలి!

నాకేమంటూ, అంటీముట్టనట్టు ఉండటం మీకు, పార్టీకి మంచిదికాదు

పార్లమెంటు తరహాలోనే రోజుకు మూడుసార్లు అటెండెన్స్ తీసుకుంటాం

జిల్లాల వారీగా ఎమ్మెల్యేలను కలసి మాట్లాడతా..

హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దూకుడుగా వ్యవహరించి.. ప్రతిపక్షాలను కకావికలం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయన్న విషయాన్ని గుర్తించాలని.. సభ లోపల వారు మాట్లాడే ప్రతి పదాన్ని మాటకు మాట తిప్పికొట్టాలని

- మిగతా 2వ పేజీలో

## గవర్నర్‌ది గాంధీభవన్ ప్రసంగం: కేటీఆర్


అట్టర్‌ఫ్లాప్ పాలనపై అబద్ధాలు మాట్లాడించారు

అసెంబ్లీ మీడియాపాయింట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్: అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేసిన బడ్జెట్ ప్రసంగం.. గాంధీభవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ నోటి వెంట అబద్ధాలు, అసత్యాలు చెప్పించి ఆయన స్థాయిని దిగజార్చిందని ఆరోపించారు. 'బడ్జెట్ ప్రసంగంలో కొత్త విషయాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలపై స్పష్టత ఇస్తారని, గత 15 నెలల పాలనపై ప్రాయశ్చిత్తం చేసుకుంటారని ఆశించాం. కానీ అలాంటిదేమీ జరగలేదుగానీ పెళ్లిలో చావుడప్పు కొట్టినట్టుగా ప్రసంగం ఉంది'అని విమర్శించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం పూర్తిస్థాయిలో ప్రజలను వంచించడమేనని, ఆయన ప్రతిష్టను సైతం తగ్గించిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యంతో రైతులు అరిగోసలు పడుతున్నారని, పంటలు ఎండిపోతున్నాయని, 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా, గవర్నర్ ప్రసంగంలో ఆ కుటుంబాలకు భరోసా ఇచ్చే ఒక్కమాట కూడా లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 25 నుంచి 30 శాతానికి మించి రుణమాఫీ జరగలేదని, గవర్నర్ నోటి ద్వారా మాత్రం రుణమాఫీ పూర్తయిందని అబద్ధాలు

- మిగతా 2వ పేజీలో



## 19న రాష్ట్ర బడ్జెట్

ఈ నెల 27 వరకు కొనసాగనున్న అసెంబ్లీ సమావేశాలు

గురు, శనివారాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ

17, 18 తేదీల్లో ప్రభుత్వ బిజినెస్.. ఎస్సీ, బీసీ రిజర్వేషన్లపై చర్చ.. బీఏసీలో నిర్ణయాలు

2లో

# బీఆర్ఎస్‌లా కుంభకోణాలు ఎవరూ చేయలేదు..

(మొదటి పేజీ తరువాయి)

దిశానిర్దేశం చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో కాంగ్రెస్ శాసనసభాపక్షం (సీఎల్పీ) సమావేశమైంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ఈ బడ్జెట్ సమావేశాలు కీలకమైనవి. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నాం. ఈ 15 నెలల కాలంలో ప్రజాప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించేందుకు బడ్జెట్ సమావేశాలను వేదికగా చేసుకోవాలి.." అని సూచించారు. గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ కంటే ఎక్కువ కుంభకోణాలు చేసినవారెవరూ లేరని, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తే ఆ కుంభకోణాలను ప్రస్తావించి తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ సభ్యుల్లో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సమావేశాలకు హాజరుకావాలని, అంటే వచ్చి సంతకం పెట్టి వెళ్లిపోవడం కాదని, సభను సీరియస్‌గా ఫాలో కావాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు సభ ప్రొసీడింగ్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకుని వాటిపై అధ్యయనం చేసి సభలో మాట్లాడే ప్రయత్నం చేయాలని.. ఆయా సబ్జెక్టులపై ప్రతిపక్షాలు చెప్పే అంశాలను తిప్పికొట్టే స్థాయికి అవగాహన పెరగాలని చెప్పారు. సభ్యుల మధ్య సమన్వయం ఉండాలని, ప్రతి ఆరుగురు ఎమ్మెల్యేలు కలిసి ఓ మంత్రి సహకారంతో తమకు ఇష్టమైన సబ్జెక్టుల గురించి నేర్చుకోవాలని సూచించారు. "ప్రతిపక్షాల విమర్శలను అటు సభలో, ఇటు బయట కూడా సమర్థంగా ఎదుర్కోవాలి. బీఆర్ఎస్ ఏం చేసినా చూసీ చూడనట్టు ఉంటే వచ్చే ఎన్నికల్లో మీపై అభ్యర్థిని నిలబెట్టరని ఏమైనా అనుకుంటున్నారా? ప్రతిపక్షాలు మాట్లాడే అంశాల గురించి నాకేమిటి, నా గురించి కాదు కదా? అని వదిలేయకుండా సమష్టి బాధ్యతగా తీసుకుని తిప్పికొట్టాలి.." అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో కూడా చురుకుగా ఉండాలని సూచించారు. సభకు ఎవరు వస్తున్నారో, లేదో చూసుకోవాల్సిన బాధ్యత విప్‌లదేనని చెప్పారు. పార్లమెంటు తరహాలోనే ప్రతి రోజు మూడు సార్లు ఎమ్మెల్యేల అటెండెన్స్ తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు.

**జిల్లాల వారీగా ఎమ్మెల్యేలను కలుస్తా..**

త్వరలోనే జిల్లాల వారీగా పార్టీ ఎమ్మెల్యేలను కలుస్తానని, అందరితో కలసి భోజనం చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. జిల్లాల వారీ అభివృద్ధిపై సమీక్షలు జరుపుతామని, అటు పార్టీకి, ఇటు ప్రభుత్వానికి మేలు చేసే కార్యక్రమాల గురించి చర్చిద్దామని తెలిపారు. అలాగే ప్రతి ఎమ్మెల్యేతో కూడా తాను వ్యక్తిగతంగా మాట్లాడుతానని.. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లోని సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసుకోవాలని సూచించినట్టు సమాచారం.

# 19న రాష్ట్ర బడ్జెట్

హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ప్రభుత్వం 19వ తేదీన (బుధవారం) ఉభయ సభల్లో రాష్ట్ర బడ్జెట్ 2025%-%26ను ప్రవేశపెట్టనుంది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బుధవారం స్పీకర్ చాంబర్‌లో బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరిగింది.ఇందులో ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్‌రెడ్డి, సీపీఐ తరఫున కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. సుమారు గంట పాటు సాగిన ఈ భేటీలో.. తాము ప్రతిపాదించిన అంశాలను సభా వ్యవహారాల్లో చేర్చాలని బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. సభను కనీసం 20 రోజుల పాటు నిర్వహించాలని బీఆర్ఎస్ కోరింది. మరోవైపు బీఏసీ సమావేశంలో ఖరారు కావాల్సిన ఎజెండాను ముందుగానే బయటికి లీక్ చేశారంటూ హరీశ్‌రావు వాట్సాప్ సందేశాలను చూపించారు. చివరికి పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. అవసరమైతే సమావేశాలను పొడిగిస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు.

# చేసిందంతా విక్రాంత్‌రెడ్డే

విజయవాడ: కాకినాడ సీ పోర్టు ప్రైవేటు లిమిటెడ్ 'వ్యవహారం'లో వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డే సూత్రధారని మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు. కేవీ రావు, అరబిందో కంపెనీ శరత్‌చంద్రారెడ్డి షేర్ల 'డీల్'లో విక్రాంత్‌రెడ్డి కర్త, కర్మ, క్రియగా వ్యవహరించారన్నారు. బుధవారం విజయవాడ కానూరులోని ప్రాంతీయ సీఐడీ కార్యాలయంలో అధికారులు ఆయనను విచారించారు. సుమారు మూడు గంటల పాటు విచారణ సాగింది. అనంతరం బయటకు వచ్చిన విజయసాయి మీడియాతో మాట్లాడారు. సీ పోర్టు వాటాలు లాక్కోవడంలో ఆది నుంచి చివరి వరకు తన ప్రమేయం లేదని స్పష్టంగా చెబుతున్నానన్నారు. కేవీ రావు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సీఐడీ అధికారులు విచారించారని తెలిపారు. "కేవీ రావు తెలుసా? అని అధికారులు ప్రశ్నించారు. ఆయనతో ముఖ పరిచయం ఉంది తప్ప, ఎలాంటి సామాజిక, రాజకీయ, ఆర్థిక సంబంధాలు లేవని అధికారులకు స్పష్టం చేశాను. అరబిందో కంపెనీ నుంచి సుమారుగా రూ.500 కోట్ల బదిలీ జరిగిన విషయంపై ప్రశ్నించారు. దాని గురించి ఎవరూ నాకు చెప్పలేదని, తెలియదని సమాధానం ఇచ్చాను. నా కుమార్తెను అరబిందోకు చెందిన కుటుంబంలో ఇచ్చానని, ఆ కంపెనీకి సంబంధించిన ఆర్థిక, వ్యాపార వ్యవహారాల్లో నేను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని తెలిపాను. విక్రాంత్‌రెడ్డి తెలుసా అని అధికారులు అడిగారు. వైవీ సుబ్బారెడ్డి కుమారుడిగా నాకు తెలుసునని చెప్పాను. సీ పోర్టు వ్యవహారాల్లో జరిగిన లావాదేవీలు నేను, విక్రాంత్‌రెడ్డి కలిసి చేశామా? అని అధికారులు ప్రశ్నించారు. ఈ విషయంలో నా ప్రమేయం ఏమాత్రం లేదని చెప్పాను. ఆరోపణలు వచ్చిన కేసులో నా పేరు ఎందుకు చేర్చారని కొంతమంది కామన్ స్నేహితుల ద్వారా అడిగించాను. ఒక అధికారి ఆదేశాలతో నా పేరు చేర్చానని కేవీ రావు కామన్ స్నేహితుడికి చెప్పారు. వైవీ సుబ్బారెడ్డి, కేవీ రావు అత్యంత ఆప్త మిత్రులని సీఐడీకి వివరించాను. విక్రాంత్‌రెడ్డిని కేవీ రావుకు నేను పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సుబ్బారెడ్డి ఎప్పుడు కాలిఫోర్నియాకు వెళ్లినా కేవీ రావుకు చెందిన రాజభవనంలో నివసిస్తారు. సీ పోర్టు వ్యవహారాన్ని ఆది నుంచి అంతిమం వరకు విక్రాంత్‌రెడ్డి నడిపించారని కేవీ రావు కామన్ స్నేహితులకు చెప్పారు. ఇదే విషయాన్ని సీఐడీకి వివరించాను" అని వెల్లడించారు. 'ఆడిట్ నివేదికలకు సంబంధించి శ్రీధర్ అండ్ సంతానం కంపెనీ నా పేరు చెబుతోందని సీఐడీ అధికారులు ప్రశ్నించారు. నా పేరు చెప్పిన శ్రీధర్ అండ్ సంతానం కంపెనీ వేంకటేశ్వరస్వామి సాక్షిగా చెప్పాలని జవాబు ఇచ్చాను.

# ఎమ్మెల్యే శిరీషదేవి ఆదివాసుల హక్కుల ఉల్లంఘించారు

**రింతాడ ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్.**



జీకే వీధి అస్త్రం ప్రతినిధి: ఆదివాసి చట్టాలపై అవగాహన రహితంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతూ ఆదివాసేతరులకు ఏజెన్సీలో గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం ఆదివాసుల హక్కుల ఉల్లంఘించడమేనని రింతాడ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ వ్యవస్థాయిలో మండిపడ్డారు.బ్రిటిష్ కాలం నుండి ముఖ్యంగా ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసి ప్రాంతాల పాలన ప్రత్యేకంగా ఉంది.సాధారణ పాలన నుంచి ఆదివాసి ప్రాంతాలను పాక్షికంగా మినహాయించడం జరిగిందని.ఆదివాసి భూమి హక్కుల పరిరక్షణ,దోపిడి నుండి విముక్తి,ప్రభుత్వ పాలనలను ఆదివాసులకు మరింతగా చేరువగా ఉంచడమే చట్టాల ముఖ్య ఉద్దేశం.ఆదివాసి హక్కులు,చట్టాలు కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే. ఆ చట్టాలను ఉల్లంఘిస్తూ, అవగాహన రహితంగా మాట్లాడుతూ ఆదివాసి చట్టాలకి మరో గండంగా నెట్టుతున్నారు.ఆదివాసి రిజర్వేషన్ తో గెలిచిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ఆదివాసుల సమస్యలను వదిలి,ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎటువంటి హక్కులు లేని ఆదివాసేతరులకు వత్తాసు పలకడం,అభివృద్ధి పేరిట పెట్టుబడులు పెట్టుటకు 1/70 భూ బదలాయింపు చట్టం ని సడలించాలని అదే పార్టీకి చెందిన శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలతో ఆదివాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది చట్టసభలో ఎన్నికైన ప్రతినిధులే.కనుక చట్టసభలకు ఎన్నికైన ఆదివాసీ ప్రజాప్రతినిధుల వలనే ఆదివాసులకు పెద్ద ముప్పే రానుంది.ఓ ఆదివాసి మేలుకో!...తరతరాలు బతకాలంటే,నీ ఉనికి ఉండాలంటే,నీ ప్రాంతం కాపాడాలనుకుంటే,నీ హక్కులు,నీ చట్టాలు,నీ సంస్కృతి కాపాడాలంటే,నీ భూమి,నీరు,సంపద,నీ అడవి కావాలనుకుంటే ప్రతి ఒక్కరు ఆడ మగ పిల్ల-పెద్దలు,అన్ని తెగలవారు,అన్ని ప్రాంతాలవారు చైతన్యవంతులై,ఐక్యతతో నిరంతర పోరాటం మన హక్కుల సాధనకు మార్గం...అందుకై బూర్జవ రాజకీయ పార్టీల మీద కాని,మన తరఫున ఎన్నికైన ప్రతినిధుల మీద గాని ఆధారపడవద్దు...మనందరం ఐక్యం పోరాటంతోనే ఆదివాసి చట్టాలు,హక్కులు సాధించుకోగలమన్నారు.

# వార్డు మెంబర్ భర్త దాడిలో గాయపడిన వ్యక్తి మృతి!!!





చోడవరం అస్త్రం ప్రతినిధి: వార్డు మెంబర్ భర్తతో గొడవ జరగగా వార్డు మెంబర్ భర్త కొట్టడంతో కిందపడి గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చోడవరం మండల కేంద్రంలో 2025 మార్చి మూడున న రాత్రి 09.00 గంటలకు చోడవరం గ్రామంలోని, బాలాజీ నగర్ వద్ద ఇందల సన్యాసిరావు, వార్డు మెంబర్ భర్త నెమల హరి మధ్య గొడవ జరిగింది. ఆ గొడవలో నెమల హరి, ఇందల సన్యాసిరావుని బలంగా చేతులుతో గుద్ది, క్రిందకి తోయడంతో ఇందల సన్యాసిరావు కిందపడి తలకు బలమైన రక్త గాయం అయింది. వెంటనే కుటుంబ సభ్యులు చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రధమ చికిత్స చేసి పరిస్థితి విషమించిందని విశాఖ కేజిహెచ్ కు తరలించారు. కేజీహెచ్ లో చికిత్స పొడుతున్నారు. ఈ గొడవపై 2025 మార్చి 4న చోడవరం పోలీసులు కేసు కట్టి దర్యాప్తు చేస్తున్నాడగా, బుధవారం ఇందల సన్యాసిరావు చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న చోడవరం ఇన్స్పెక్టర్ కేసు ను ఆల్టర్ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళాసాధికారిత టిడిపి పెటెంట్

(మొదటి పేజీ తరువాయి)

ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్దాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తు న్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహాలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు.

# నిరంతరం ప్రజలతోనే..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాం. అధికార పక్షానికి ధీటైన సమాధానం ఇస్తూ వస్తున్నాం. కళ్లు మూసి తెరిచేసరికే ఇప్పటికే దాదాపు సంవత్సరం అయిపోయింది. మరో మూడు నాలుగు సంవత్సరాల్లో జరిగే ఎన్నికల్లో మళ్లీ గెలిచేది వైఎస్సార్‌సీపీనే. ఈరోజు వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రతి కార్యకర్త గ్రామంలోని ఏ ఇంటికైనా ధైర్యంగా వెళ్లగలడు. ఏ పేద ఇంటికైనా మన కార్యకర్త సగర్వంగా, కాలర్ ఎగరేసుకుని వెళ్లగలిగే అవకాశం ఉంది. ఆ కార్యకర్తను చూసినప్పుడు ఆ ఇంట్లో ప్రతి అక్క, ప్రతి చెల్లి, ప్రతి సోదరుడు, ప్రతి అవ్వ, తాత, ప్రతి రైతు చిరునవ్వుతో పలకరిస్తారు. ఎందుకంటే.. వైఎస్సార్‌సీపీ ఎప్పుడైనా కూడా చెప్పిందంటే చేస్తుందన్న నమ్మకం ఈ రోజుకూ ప్రతి ఇంట్లో ఉంది కాబట్టే! ఈరోజు విద్యాదీవెన, వసతి దీవెనకు సంబంధించి, పిల్లలకు జరుగుతున్న అన్యాయంపై నిరసన కార్యక్రమం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు 10 నెలలు అవుతోంది. ఎన్నికల వేళ వాళ్లు చెప్పిన సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలన్నీ గాలికెగిరిపోయాయి. చదువులు, వైద్యం, గవర్నెన్స్, వ్యవసాయం.. ఏది చూసినా వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ఈరోజు పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి, ఒక్కొక్క క్వార్టర్‌కు రూ.700 కోట్ల చొప్పున విద్యాదీవెన కింద ఏడాదికి నాలుగు క్వార్టర్లకు రూ.2,800 కోట్లు కేటాయించాలి. వసతి దీవెన కింద ప్రతి ఏడాది ఏప్రిల్‌లో మరో రూ.1,100 కోట్లు కేటాయించాలి.

## గవర్నర్‌ది గాంధీభవన్ ప్రసంగం: కేటీఆర్

చెప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సాయం అందక ఆగమాగమవుతుంటే, రైతుబంధు అందిందని, అసత్యాలు వల్లించారని విమర్శించారు. సాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని, గోదావరి పరీవాహకంలో పంటలు ఎండిపోతున్నాయని, దీనికి సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 83 మంది విద్యార్థుల మరణాలపై గవర్నర్ ప్రసంగంలో ఒక్క సానుభూతి మాట కూడా లేదని విచారం వ్యక్తం చేశారు. కులగణన పేరుతో బీసీల సంఖ్య తగ్గించి, వారిని మోసం చేసి.. ఏదో ఉద్ధరించినట్టు సోషల్‌జస్టిస్ అని గవర్నర్ నోటివెంట అబద్ధాలు చెప్పించడం సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అవమానించిందని తాము అనడం లేదని, అధికార కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఒకరు గళం విప్పితే, ఆయన్ను సస్పెండ్ చేశారన్నారు. రాష్ట్రంలో ఒక్క బీసీ సంక్షేమ సంఘమైనా కులగణన లెక్కలు సరైనవని అంటుందా? ఒక్క బీసీ బిడ్డ మీ లెక్కతో ఏకీభవిస్తున్నడా? మీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలైనా ఏకీభవించే పరిస్థితి ఉందా అంటూ ప్రశ్నించారు.

# త్రిభాషా సూత్రం ముమ్మాటికీ సమ్మతమే

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ఇపికి మద్దతు పలికారు. భాషలు నేర్చుకోవడంలో తప్పులేదన్నారు. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనూ దీనిపై ఎంపీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ, ప్రముఖ వితరణశీలి సుధామూర్తి దీనిపై మాట్లాడుతూ.. త్రిభాషా సూత్రానికి మద్దతు పలికారు. ఎక్కువ భాషలు నేర్చుకోవడం పిల్లలకే మంచిదన్నారు. 'ఒక వ్యక్తి అనేక భాషలు నేర్చుకోవాలని సూచిస్తాను. నాకు 7-8 భాషలు వచ్చు. నేర్చుకోవడాన్ని నేను చాలా ఇష్టపడతా. పిల్లలు కూడా దీని వల్ల మంచి ప్రయోజనాలు పొందుతారు' అని సుధామూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందీ వివాదం వేళ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం దీనిపై మాట్లాడుతూ.. 'ద్విభాషా పద్ధతిపై తమిళనాడు చాలా స్పష్టంగా ఉంది. ప్రపంచ శాస్త్ర, సాంకేతికత, వాణిజ్య విధానాలతో అనుసంధానం కోసం ఆంగ్లం నేర్చుకోవాలి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం కోసం తమిళం ఉండాలి. ఒకవేళ మూడో భాషను నేర్చుకోవాలంటే అది విద్యార్థుల అభీష్టానికి వదిలేయాలి. అంతేగానీ.. తప్పనిసరి అంటూ బలవంతంగా రుద్దకూడదు. కేంద్రం చర్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం' అని అన్నారు.

సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

# అస్త్రం

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రకాశం - బాపట్ల

గురువారం 13 -3-2025




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం గురించి చర్చ

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

## చర్చలో పాల్గొన్న పలువురు పూర్వ విద్యార్థులు






చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 12: చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 నుండి 1990-91 సంవత్సరాలలో చదివిన పూర్వ విద్యార్థులు చైతన్య రెడ్డి చావా శ్రీనివాసులు టీచర్ పాలిశెట్టి సత్యం గ్రంధి హేమసుందరం సంగిశెట్టి పీరయ్య ఇండ్ల ప్రసాద్ పెరుగు శ్రీను కాశయ్య లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని ఆత్మీయ సమావేశం గురించి చర్చించారు ఈ సందర్భంగా చైతన్య రెడ్డి మరియు చావా శ్రీనివాసులు (టీచర్) మాట్లాడుతూ చాలా ఏళ్ల క్రితం మనము ఈ పాఠశాలలో చదువుకున్నాము అందరూ వివాహాలు చేసుకుని వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. పాత జ్ఞాపకాలను ఒకసారి గుర్తు చేసుకుని పూర్వ విద్యార్థినిలు ఒక్క చోటకు చేర్చి చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటామని తెలిపారు. మన పాఠశాల మనకు కేవలం చదువు నేర్పించడమే కాదు మనలో స్నేహము సహకారం మరియు సృజనాత్మకతను పెంపొందించి స్నేహ బంధాలు మన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమమును ఎలా విజయవంతం చేయాలని దానిపై మనందరం దృష్టి సారించాలని ఈ పాఠశాలలో చదివిన ప్రతి ఒక్కరికి తెలియపరిచి సమావేశమునకు వచ్చేటట్లు చూడవలసిన బాధ్యత మనపై ఉందని దూర ప్రాంతాలలో ఉన్న పూర్వ విద్యార్థులకు సమాచారం అందించడానికి వారికి ఈ సమావేశం గురించి తెలియజేయడానికి కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సమావేశం గురించి పూర్వ విద్యార్థుల అభిప్రాయాలను సలహాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలతో పాఠశాలను తమ వంతు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. పూర్వ విద్యార్థుల సమావేశం ద్వారా మనందరి మధ్య ఉన్న అనుబంధం బలంగా మారుతుంది కాబట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మనమందరం కలిసి పనిచేయాలని తెలిపారు.





# చంద్రబాబు బీసీల పక్షపాతి ఆముదాలపల్లి గంగాధర్

**కొండపి అస్త్రం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని నియోజకవర్గ శాలివాహన సాధికార కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి గంగాధర్ అన్నారు. మండల కేంద్రమైన కొండపిలో బుధవారం శాలివాహన సాధికార కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమంపై ఇచ్చిన పలు హామీల్లో కూటమి ప్రభుత్వం కుమ్మరుల ఆణిముత్యం రామాయణాన్ని తెలుగులో రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడానికి జీవో విడుదల చేయడం మంచి పరిణామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి శాలివాహన సాధికారక కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బూ ధవాటి సోమయ్య డాక్టర్ సిహెచ్ సుబ్బయ్య, రాజవరపు బ్రహ్మానందం, ఇజగిరి కాశయ్య, మారెళ్ళ రాము, గుగ్గుల శీను తదితరులు ఉన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

# జయప్రదం చేయాలి

### జనసేన నాయకులు గూడంశెట్టి రవికుమార్



చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 12: ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని చంద్రశేఖరపురం మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంనకు జన సైనికులు భారీ ఎత్తున తరలి వెళ్లాలని అన్నారు జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు జన సైనికులు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తిస్తామని జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు తెలియజేశారని అన్నారు అప్పుల ఊబిలోకి కోరుకున్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజలు పెట్టుకున్న నమ్మకం నిజం చేయడానికి పనిచేస్తున్నారని అన్నారు పార్టీ కోసం కష్టపడి ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు రేపు జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవంనకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని వేచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు హాల్ టికెట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందమంతా విద్యార్థులకు పలు సూచనలు చేసి వారిలో స్ఫూర్తి నింపారు. ఈనెల 17 నుంచి 31 వరకు జరగనున్న పబ్లిక్ పరీక్షలకు తామంతా సిద్ధంగా ఉన్నామని, పరీక్షలు అంటే తమకు భయం లేదని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తామని విద్యార్థులు ధీమా వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవుపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ బృందమంతా ప్రణాళికలతో కూడిన విద్యా విధానాన్ని అవలంబిస్తూ, విద్యార్థులకు ఎప్పటికప్పుడు గ్రాండ్ టెస్ట్ లు నిర్వహిస్తూ, గత పరీక్షల్లో వారు చేసిన తప్పులను సరిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## జిల్లా సమాఖ్య అధ్యక్షురాలుగా

# గడ్డం కవిత ఏకగ్రీవంగా ఎన్నిక

టంగుటూరు : అస్త్రం న్యూస్: మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గా టంగుటూరు మండలానికి చెందిన గడ్డం కవిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా డైరెక్టర్ నారాయణ తెలిపారు. ఒంగోలు లోని టిటిడిసి కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఏన్నికల్లో 38 మండలాలకు చెందిన మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు గడ్డం కవిత మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవికి ప్రతిపాదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం నుండి పేదలకు అందాల్సిన ప్రతి ఒక్క సంక్షేమం ప్రతి గడపకు చేర్చడంలో గుర్తు చేస్తానని ఆమె అన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ కందుకూర్ కందుకూర్ జిల్లాలో చాలా ప్రాంతాల్లో గ్రూప్ సభ్యుల సమావేశాలు, గ్రామీణ పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు సరిగ్గా అందడం లేదన్నారు. త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతారహితంగా పనిచేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. లీగల్ కోఆర్డినేటర్ బి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. కార్యవర్గ సభ్యులుగా పటాన్ జైనాభి, పి మేరమ్మ, సిహెచ్ ఝాన్సీ రాణి, కె నాగలక్ష్మమ్మ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు,,, ఎన్నికల అధికారి గా రాచర్ల ఎపియం రమేష్ బాబు,, లీగల్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య తదితరులు హాజరయ్యారు.





# అధికారుల నిర్లక్ష్యం బాలింతకు తప్పని కష్టం

- బాలింతని 3కిలోమీటర్ల డోలితో తరలింపు.
- పూర్తికాని రోడ్డు పనులు
- స్పందించని అధికారులు!
- స్పీకర్ అయ్యన్న ఇలాకాలో బాలింతకు తప్పని కష్టాలు
- అధికారులు స్పందించకుంటే కలెక్టరేట్ ను ముట్టడి

గొలుగొండ, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: అధికారుల నిర్లక్ష్యం గుత్తేదారు వైఫల్యం వెరసి ఓ బాలింతకు కష్టాలు తప్పలేదు. పచ్చి బాలింతకు మూడు కిలోమీటర్లు డోలిపై తరలించాల్సిన దుస్థితి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇలా కానలో చోటు చేసుకోవడం చూస్తుంటే సభ్యసమాజం తలదించుకునే పరిస్థితి నెలకొందనక తప్పదు. అనకాపల్లి జిల్లా,నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో గల గొలుగొండ మండలం కే.ఎల్లవరం పంచాయతీ శివారు పివిటీజి డొంకాడ కొండు గిరిజన గ్రామం. ఈ గ్రామంలో 29 కుటుంబాలు 170 మంది జనాభా జీవనం సాగిస్తున్నారు,గ్రామానికి చెందిన మువ్వల మేరీ (28)మూడవ కాన్పు అర్ద ర%



సామాన్యుడి ఆయుధం
4
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం 13-3-2025

# ఎడ్లవీధి లో 5 సెంట్లు పంచాయతీ స్థలం కబ్జా...!!

## అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణం

## అంబేద్కర్ కాలనీ వాసులు మండిపాటు

## కబ్జా ల పై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్న కాలనీ వాసులు

**చోడవరం అస్త్రం ప్రతినిధి:** చోడవరం మేజర్ పంచాయతీ పట్టణ పరిధిలో ఎడ్ల వీధి అంబేద్కర్ కాలనీ దగ్గర చెరువు గట్టును ఆనుకొన్న పంచాయతీ స్థలములో అక్రమ నిర్మాణం చేయుడమే కాకుండా ప్రభుత్వ మంచి నీటి బోరును కూడా కబ్జా చేయుడము పై కాలనీ వాసులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ బుధవారం మీడియా కు సమాచారం అందజేసారు. దీనితో తీగ లాగితే డొంక అంతా కదిలిందన్నట్లుగా భూ కబ్జాలు వెలుగులోకి వస్తున్నాయి. సంఘటనకు సంబంధించి వివరా ల్లోకి వెళితే, ఎడ్లవీధి చెరువు గట్టు కు ఆనుకొని, అంబేద్కర్ కాలనీ పంచాయతి స్థలం లో పూర్వం మంచి నీరు, నుయ్యి చాలా పెద్దది ఉండేది. అక్కడే స్నానాలు చేసేవారు, చాలా మంది మంచి నీళ్లు తాగేవారు. తరువాత ఆ నుయ్యి ని కప్పేసారు. కప్పిన స్థలం సుమారు 5 సెంట్లు ఉంటుంది. దానిని టీడీపీ నాయకులు అండతో ఆ స్థలములో ప్రహరీ గోడ నిర్మాణం అక్రమంగా కట్టేసారు. మధ్యలో గవర్నమెంట్ బోరు కలిపి కబ్జా చేసారని కాలనీ వాసులు గుట్టు రట్టు చేశారు. ఆ స్థలం సర్వే నెంబర్ 66/157/7, ఈర్లె కుటుంబ వాళ్లది కాదని ఇటీవల అధికారిక లెక్కల్లో తేలిపోయింది. అయితే ఇటీవల కాలములో టీడీపీ అధికారం రావటం తో మాజీ టీడీపీ ఎం.పీ.టీ.సీ ఈర్లె శ్రీను అండతో కబ్జారాయుళ్లు అక్రమ నిర్మాణం చేసేసారని



ఆరోపిస్తూ కాలనీ వాసులు ఈ అక్రమ నిర్మాణం, మంచి నీరు బోర్ కబ్జా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని పై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని కాలని వాసులు చెబుతున్నారు. కబ్జారాయుళ్లపై చర్యలు తీసుకోవాలని, పంచాయతీ, రెవెన్యూ ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిందిగా అధికారులను వారు కోరుతున్నారు.



# పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని వేచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు హాల్ టికెట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందమంతా విద్యార్థులకు పలు సూచనలు చేసి వారిలో స్ఫూర్తి నింపారు. ఈనెల 17 నుంచి 31 వరకు జరగనున్న పబ్లిక్ పరీక్షలకు తామంతా సిద్ధంగా ఉన్నామని, పరీక్షలు అంటే తమకు భయం లేదని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తామని విద్యార్థులు ధీమా వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవుపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ బృందమంతా ప్రణాళికలతో కూడిన విద్యా విధానాన్ని అవలంబిస్తూ, విద్యార్థులకు ఎప్పటికప్పుడు గ్రాండ్ టెస్ట్ లు నిర్వహిస్తూ, గత పరీక్షల్లో వారు చేసిన తప్పులను సరిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కార్యచరణ సమన్వయకర్తగా రామ్మూర్తి నాయుడు నియమకం



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ నిర్వహణకు సంబంధించిన కమిటీలో దేవరాపల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడుకు అవకాశం దక్కింది .మాడుగుల నియోజకవర్గం నుంచి సభ కార్యాచరణ సమన్వయకర్తగా గొర్రుపోటు రామ్మూర్తి నాయుడుని నియమించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు , మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణకి, అనకాపల్లి జిల్లా జనసేన అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సభ విజయవంతం చేయడానికి నా శాయశక్తులా కృషి చేస్తానని రామ్మూర్తి నాయుడు అన్నారు.

# ప్రామిస్ లాండ్ ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ వితరణ

### "గిరిజన విద్యార్థులకు స్టేషనరీపౌష్టికాహారం పంపిణీ"

అనంతగిరి, అస్త్రం ప్రతినిధి:దాతల సహకారం తో అనంతగిరి మండలములో గల అనంతగిరి, కాశీపట్నం, కొత్తూరు మరియు లక్ష్మీపురం, గ్రామ పంచాయతిల పరిధిలో గల పల్లంవలస, సారవని పాలెం , బంగారం పేట, గంగవరం, దింసారాయి, అనంతగిరి లష్మిపురం, బీసుపురం, మరదగూడ, వంకయ్య పాలెం, బల్లియ్య గూడ,కితలంగి గ్రామాలలో గల పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ ఐటమ్స్ నోట్ బుక్స్, టేబుల్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎరైసర్స్, వేరుశెనక చక్కిలు,గుడ్ డే బిస్కెట్స్, సంతూర్ సబ్బులు సుమారు 512 మంది పేద పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయుట జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రమైస్డ్ లాండ్ సంస్థ అధ్యక్షురాలు అయిన దీసరి దేముదమ్మ మరియు సంస్థ ట్రెజర్ అయిన ఉప్పాటి చిన అప్పారావు లు మాట్లాడుతూ...సంస్థదాతల నుండి విరాళములు సేకరించి సంస్థ సభ్యుల సహకారంతో విద్యార్థులలో విద్య పై ఇంట్రెస్ట్ పెంచే దిశగా పైన తెలిపిన మెటీరియల్స్ పంపిణీ చేయుచున్నమని అదేవిధంగా కార్యక్రమంలో విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత మరియు ప్రభుత్వ పాఠశాలలో లభించు పౌష్టికాహారం, అదేవిధంగా ఇంటివద్ద లభించే పదార్థములతో సులభంగా పౌష్టికాహారం తయారుచేసుకొని తీసుకోవాలి అని మరియు సీజనల్ గా వచ్చే అనారోగ్య సమస్యలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ముఖ్యంగా త్రాగునీరు మరగ కాచి త్రాగాలనిసంస్థ సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించుట జరిగిందని తెలియజేశారు. కార్యక్రమం లో సంస్థ ప్రోగ్రాం ఇన్చార్జి అయిన దీసరి బుద్దు రాజు, సంస్థ సిబ్బంది జన్ని సింహాద్రి, స్వాభి అప్పలరాజు,పాంగి ప్రసాద్, సమర్ది కృష్ణ, పాల్గొన్నారు.




# స్వయం ఉపాధి కల్పనకు దరఖాస్తులు ఆహ్వానం

## ఎంపీడీవో హేమ సుందర్రావు



**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం ఆహ్వానిస్తున్నట్లు చీడికాడ ఎంపీడీవో వి హేమ సుందర రావు ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి.(బిసి, కాపు(కాపు, బలిజ, తెలగ, ఒంటరి), ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ,బ్రాహ్మణ కులములకు)2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి., కాపు (కాపు, బలిజ, తెలగ, ఒంటరి), ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంబంధించిన లబ్దిదారులకు బిసి కార్పొరేషన్, విజయనగరం వారి ద్వారా ఈ దిగువ తెలిపిన పథకములకు సబ్సిడీ ఋణం మంజూరు చేయుటకు గాను, దరఖాస్తుదారులు ఏపీ-ఓబి ఎంఎంఎస్ ద్వారా వారి పేరును ఆన్లైన్ లో నమోదు చేసుకునేందుకు2025 మార్చి 10 2025 మార్చి 22 వరకు అవకాశం కల్పించారన్నారు.వ్యవసాయం & అనుబంధ, రవాణా, పరిశ్రమలు, సేవలు, వ్యాపార రంగాలలో స్వయం ఉపాధి పథకాలు.బి. ఫార్మసీ /డి. ఫార్మసీ అభ్యర్థులకు చెందిన నిరుద్యోగ బిసి మరియు ఈ డబ్ల్యూ ఎస్ యువతకు జెనరిక్ ఫార్మసీలు.మేదర & కుమ్మరి / సాలిహాన వృత్తి పని చేయుచున్న మేదర &కుమ్మరి / సాలిహాన కమ్యూనిటీ వారికి ఒకరు లేదా ముగ్గురు (3) నుండి ఐదుగురు (5) సభ్యులు గ్రూపుగా ఏర్పడిన వారికి బ్యాంకు లింకేజ్ తో ఆర్థిక సహాయం చేపడుతుందని.బిసి కార్పొరేషన్ కు బిసిలందరూ దరఖాస్తు చేసుకొనవచ్చునని, కాపు కార్పొరేషన్ కు కాపు, బలిజ, తెలగ, ఒంటరి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు దరఖాస్తు చేసుకోవచ్చుని.ఇబిసి కార్పొరేషన్ కు ఇబిసి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ దరఖాస్తు చేసుకోవచ్చుని.కమ్మ కార్పొరేషన్ కు కమ్మ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు,రెడ్డి కార్పొరేషన్ కు రెడ్డి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు,ఆర్య వైశ్య కార్పొరేషన్ కు ఆర్య వైశ్య కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు.క్షత్రియ కార్పొరేషన్ కుక్షత్రియ, కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు.బ్రాహ్మణ కార్పొరేషన్ కు బ్రాహ్మణ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు.బి.సి., కాపు, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీఋణముల మంజూరుకు నియమ నిబంధనలు...అన్ని వనరులు కలుపుకుని పట్టణ ప్రాంతము వారి ఆదాయము రూ.1,03,000/- గ్రామీణ ప్రాంతము వారి ఆదాయము రూ.81,000/- లేదా అంతకంటే తక్కువగా ఉండవలెనని,21 నుండి 60 సం. ల మధ్య వయసు గలవారు అర్హులని,కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులముల వారికి 21 నుండి 50సం.ల మధ్య వయసు కలిగి ఉండవలెనని,తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రములు, ఆదార్ కార్డు తప్పనిసరిగా కలిగి యుండవలెనని,ఒక కుటుంబము యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులని,జెనరిక్ ఫార్మసీ కొరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థి ఖచ్చితంగా బి. ఫార్మసీ / డి. ఫార్మసీ పూర్తి చేసి యుండవలెనని, నిరుద్యోగి లేదా స్వంత మెడికల్ షాపు లేనివారై ఉండవలెనని,పై తెల్పిన విధంగా అర్హతలున్న వారు https://apobmms.apcfss.in/ వెబ్ సైట్ (ఆన్ లైన్) లో తేదీ తేదీ 10.03.2025 నుండి 22.03.2025 లోగా వారి పేర్లను AP-OBMMS వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవలసినదిగా ఆయన కోరారు.



# గంజాయి సాగు వద్దు - సంప్రదాయ పంటలే ముద్దు

## పరివర్తన అవగాహన సదస్సు

ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి : మంచంగి పుట్టు మండలంబరడ పంచాయతీ పరిధిలోని బిమిడి గ్రామంలో ప్రభుత్వ నిర్దేశాల ప్రకారం జిల్లా కలెక్టరు వారి ఆదేశానుసారం రైతులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దల సమక్షంలో మండల వ్యసాయాధికారి ఆధ్వర్యంలో గంజాయి సాగు వద్దని, సాగుచేయడం చట్ట రీత్యా నేరం అని తెలియచేస్తూ, గంజాయి సాగు చేయటం వల్ల జరిగే నష్టం పై వివరించారు. ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే సాంప్రదాయ పంటలు, వాణిజ్య పంటలు, కూరగాయ పంటలు సాగు మేలని తెలియజేశారు.గ్రామస్తులందరిచేత గంజాయి సాగుచేయమని ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి కి ప్రత్యామ్నాయంగా మామిడి, జీడి మామిడి, సిల్వర్ ఓక్, కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం వంటివి సాగు చేయాలని కోరారు.కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి ఎం శ్రీనివాస్ బాబు, ఐ సి ఆర్ పి లు కే.అద్దు, కే.బిస్సునాథ్,కే.వెంకట్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాలి కుంటు టీకా కార్యక్రమం

## ఆకస్మిక తనిఖీ చేసిన ఏడి



చీడికాడ అస్త్రం ప్రతినిధి: జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమ%శీ% లో భాగంగా బి. సింగవరం గ్రామంలో జరుగుతున్న టీకా కార్యక్రమాన్ని మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు మండలంలో 1680 పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేసినట్లు తెలియ జేశారు.పాడి రైతులందరూ తమ వద్ద ఉన్న అన్ని మగ,ఆడ పశు వులన్నిటికి ఈ టీకా వేయించాలన్నారు. ఈ వ్యాధి సోకిన తర్వాత పశువులు చికిత్స చేసినప్పటికి పశువుల పాల ఉత్పత్తి పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కండివరం పశు వైద్యాధికారి డా. గణేష్, జైతవరంపశు సహాయకులు శ్రీనివాస రావు పాల్గొన్నారు.

5

సామాన్యుడి ఆయుధం

అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం 13 -3-2025


# ఆంధ్రప్రదేశ్ లో సరికొత్త పాలనా వ్యవస్థకు సిపిఎం చంద్రబాబు శ్రీకారం!!

## జిల్లాకు ఓ ప్రత్యేక అధికారి

## ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ, అమలు బాధ్యతలు

అమరావతి అస్త్రం స్టేట్ బ్యూరో : ఆంధ్రప్రదేశ్లో సరికొత్త పాలనా వ్యవస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల్ని సమర్థంగా అమలు చేసేందుకు, పరిపాలనను బలోపేతం చేసేందుకు, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సమస్యల సత్వర పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని జిల్లాలకు ఇన్చార్జులుగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారులను జోనల్ ఇన్చార్జులుగా నియ మించారు.జిల్లా ఇన్చార్జులుగా నియమించిన అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో పాల్గొని జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులకు సహాయకారిగా ఉండాలి.15 రోజులకోసారి జిల్లా అధికారులతో సమీక్ష సమా వేశాలు నిర్వహించాలి. గ్రామాల్లో పర్యటించాలి. నెలకు కనీసం రెండుసార్లు గ్రామాల్లో రాత్రి బస చేయాలి.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలి. తగు చర్యలు చేపట్టాలి. నెలవారీ పురోగతి నివేదికను జోనల్ ఇన్చార్జి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించాలి.జోనల్ ఇన్చార్జుల బాధ్యతలుప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలకు వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించాలి.నెలవారీ సమీక్షలు నిర్వహించాలి. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల్లో పాల్గొనాలి. (ఉదా: ప్రతి నెల 1న పింఛన్ల పంపిణీ. ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర)నెలకోసారి గ్రామాలను సందర్శించి అక్కడ రాత్రి బస చేయాలి. పారిశ్రామికవేత్తలు, రైతులు, లబ్దిదారులు, ప్రజాప్రతి నిధులు, పన్నుచెల్లింపుదారులతో చర్చలు నిర్వహించాలి.జిల్లా కలెక్టర్లు, కీలక అధికారులకు పరిపాలనా సంబంధిత శిక్షణ అందించాలి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార స్థితిని సమీక్షించాలి.ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో అవాంతరాలను గుర్తించి, జాప్యానికి కారణాలను విశ్లేషించాలి.ముఖ్యమైన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, వ్యయాన్ని సమీక్షించాలి.జిల్లా పురోగతి, సమస్యలు, సిఫారసులను ముఖ్య కార్యదర్శికి నివేదించాల్సి ఉంటుంది. ఈ విధంగా పాలన వ్యవస్థను అందించేందుకు ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారు.



# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష

చోడవరం అస్త్రం ప్రతినిధి: మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి బాబ్జి మాట్లాడుతూ విద్యార్థులు భయాందోళన పోగొట్టేందుకు ఈ పరీక్షలు ఎంతగానోఉపయోగపడుతున్నాయని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ పరీక్ష నిర్వహించడం జరిగిందని ఈ పరీక్ష రాసే అవకాశాన్ని సుమారుగా 600 మంది విద్యార్థులువినియోగించుకున్నారని, దీనిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది మందికి బహుమతి ప్రధానం చోడవరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చోడవరం మండల విద్యాశాఖ అధికారి సింహాచలం చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన జి జెదెక్ (భాష్యం స్కూల్ )బి కార్తీక్( జడ్పీహెచ్ స్కూల్) హార్దిక్ రామ్, (రవి కాన్వెంట్) కె.యామిని (జడ్పీహెచ్ స్కూల్ ) ఏ యజ్ఞశ్రీ( జడ్పీహెచ్ స్కూల్ ) తనీష్ మెహర (చలపతి స్కూల్ ) అమీరున్నీస్ (జడ్పీ గర్ల్స్ స్కూల్) శశి వదన్ (భాష్యం)నవీన్ ప్రకాష్,(రవి కాన్వెంట్)లాస్యా మధులిక, (చలపతి) లకు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.

# బాబు మీకో దండం మాకు రోడ్డు సౌకర్యం కల్పించండి

## మోకాళ్ళపై నిల్చోని గిరిజనుల నిరసన





మాడుగుల అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: బాబు మీకో దండం మాకు రోడ్డు సౌకర్యం కల్పించండి అంటూ ఏడు గ్రామాల గిరిజనులు మోకాళ్లపై నిలుచుని నిరసన తెలిపిన సంఘటన అనకాపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. అనకాపల్లి జిల్లావి మాడుగుల మండలం శంకరం పంచాయతీలోని తాడివలస. గోప్పూరు. రాయిపాలెం. రాజంపేట. వెలగలపాడు. కోత్తవలస. మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస తాడివలస,ఉరక గెడ్డలపై రెండు వంతెనలు నిర్మించాలని ఏడు గ్రామాలకు చేందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు మహిళలు మొకాళ్ళపై నిలబడి చంద్రబాబు నాయుడు మాగ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించండి!పవన్ కల్యాణ్ బాబు మాగిరిజన గ్రామానికి రోడ్లు సౌకర్యం కల్పించండి! అంటూ పెద్ద ఎత్తున అందోళన చేపట్టి నినాదాలు చేశారు. వీరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి. కె భవాని పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఈగ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9 కోట్ల ముప్పై లక్షల రూపాయలుతో రోడ్లు వంతెనలు నిర్మిస్తున్నట్లు చల్లని వెన్నెల అందించే చంద్రుని లాంటి చంద్రబాబు, ప్రతి జీవికి ఊపిరిని అందించే ప్రాణవాయువు లాంటి పవనుడు(పవన్ కళ్యాణ్) ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి అయ్యారు మాకు అన్ని సమకూర్తాయని భావిస్తే ఎన్నికల అయ్యి తోమ్మి నెలలు అవుతున్న కనీసం పట్టించు కోలెదన్నారు, వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిణీలను,బాలింతలను డోలిలుకట్టి మోసుకు వస్తున్నారాన్నారు. పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసుపత్రికి వెల్లాలాన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,గోట్టివాడ నుండి కోత్తవలస వెలగలపాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయిపాలెం రాజంపేట మీదుగా క్రిష్ణం పాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించవచ్చునని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఓక్క గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం నెరవేర లెదన్నారు. కూటమి ప్రభుత్వ లోని ,ఎమ్మెల్యే యంపి లు స్థానికులు కావక పోవడం.తో ఇక్కడ గిరిజనులు సమస్యలు తెలియక పోవడం అవగాహనా లేకపోవడంతో గిరిజను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఈగ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించక పోతే పోరాటం ఉద్రుతం చేస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సోమల నరసింహారావు. జన్ని చిన్నారావు. సోలం సన్యాసమ్మ. సోలం మంగ. గురువుల కృష్ణమూర్తి.సాగరి.ఈశ్వరరావు అధిక సంఖ్యలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గోల్డ్ విరాళం

చీడి కాడ అస్త్రం ప్రతినిధి: ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పదివేల రూపాయలు విరాళం అందజేశారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలం తునివలస గ్రామం లోశ్రీ శ్రీ శ్రీ సీతరామ స్వామి వారి నూతనంగా నిర్మించిన గుడి ప్రారంబోత్సవం కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చిడతలు కార్యక్రమం లో పాల్గొన్న గవిరెడ్డి రామానాయుడు మిగిలి ఉన్న ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేయాలని విరాళాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# ఘనంగా వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం



కొయ్యూరు: అస్త్రం ప్రతినిధి : మండలం లో పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆద్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే చెతుమీదగా జెండా ఎగరవెసిన అనంతరం కెక్ కట్ చెసారు. ఈ కార్యక్రమం లో కొయ్యూరు మండల వైయస్సార్ సిపి నూతన మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు. (ఎంపిటిసి) జీల్లా సభ్యులు సూరిబాబు, పోతురాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలాపు సూరిబాబు, సర్పంచ్ పోట్టిక శ్రీను బాలరాజు,వైసిపి నేత లు, గాంధీ, రాంమూర్తి, కృష్ణ, బాలయ్య , కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం

## మాజీ డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

## బి.కింతాడలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన వైఎస్సార్సీపీ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు సాగిస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందని మాజీ డిప్యూటీ సిఎం, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ మేరకు మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు హాజరై దివంగత సిఎం డా. వైఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్సిపి జెండాను మాజీ డిప్యూటి సిఎం బూడి ఆవిష్కరించారు. జైజగన్, జైజై జగన్, జై వైఎస్సార్సీపీ,జైజై వైఎస్సార్సీపీ అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి వారి సమస్యలపై వైఎస్సార్సీపీ రాజీలేని పోరాటంసాగిస్తుందన్నారు. అనతి కాలంలోనే ప్రజల గుండెల్లో సుస్థిర స్థానంసంపాదించుకొని తిరుగులేని శక్తిగాదూసుకుపోతుం దన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మీ, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, కె.వి. రమణ, రొంగలి నారాయణమ్మ, కర్రి సూరినాయుడు, నాగిరెడ్డిశతారినాయుడు, చల్లా నాయుడు, గంధం రామకృష్ణ, పోతల రఘు వెంకట ప్రసాద్, కెఎస్.అప్పలనాయుడు, బండారు దేముడునాయుడు,రుత్తల రాంబాబు, చింతు రాము, గొర్లె కొండలరావు తదితర వైఎస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, సర్పంచ్లు, ఎంపీటీసీలుపాల్గొన్నారు.



# వైసీపీ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రోలుగుంట అస్త్రం ప్రతినిధి : పెదబొడ్డేపల్లి వైయస్సార్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతుల మీదుగా కేకును కట్ చేసి వైయస్సార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2011 మార్చి 12న పార్టీని స్థాపించారని నేటికీ 15వ ఆవిర్భావంలో ప్రజల యొక్క సమస్యల్ని నేరుగా అడిగి తెలుసుకున్నారని తెలిపారు.అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాలన్నీ రాజకీయాలు పార్టీలు చూడకుండా ప్రజలకు నేరుగా అందేలా అమలు చేసిన ఘనత జగనన్నకే సాధ్యమని తెలిపారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పోటీ చేసే దమ్మున్న నాయకుడు జగనన్నని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో మళ్లీ వైయస్సార్ ప్రభుత్వం వస్తుందని ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ నాయకులు,జడ్పీటీసీలు, సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజ్ పోరుకు తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ అనకాపల్లిలో బుధవారం చేపట్టిన 'యువత పోరు'కు దేవరాపల్లి మండలం నుంచి వైఎస్సార్సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మాజీ డిప్యూటీ సిఎం, వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు పిలుపు మేరకు మండల వ్యాప్తంగా పలువురు వైఎస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు ద్విచక్ర వాహనాలు, కార్లలో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మీ, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, సర్పంచ్లు కర్రి సూరినాయుడు, నాగిరెడ్డి శతారినాయుడు, చల్లా నాయుడు, గంధం రామకృష్ణ, పోతల రఘు వెంకట ప్రసాద్, రుత్తల రాంబాబు, చింతు రామారావు, చల్లా మహేష్ తదితర వైఎస్సార్సీపీ నాయుకులు తరలివెళ్లారు.



6

సామాన్యుడి ఆయుధం

అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం 13 -3-2025

# హైవే అధికారులు కించుమండలో సోలార్ విద్యుత్ అమర్చాలి

## కొట్నాపల్లి పెద్దగరువు కు సోలార్ విద్యుత్. ఏర్పాటు చేయాలి.

## కించుమండ, దుంబ్రిగుడ, అరుకు గ్రామాలకు సోలార్ లైట్లు వేయాలి

## కలెక్టర్, పి ఓ, స్పందించాలి.

దుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: గిరిజన ప్రాంతంలో మంజూరైన గ్రీన్ హైవే ఎన్ హెచ్ 516ఈ ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకుని నిర్మాణం చేయడం జరుగుతుంది.అయితే హైవే అంటే చాలా స్వభామానంగా అందంగా ఉంటుంది.ఊర్లలో డ్రైనేజీ, ఫుట్ పార్క్,సోలార్ విద్యుత్, డివైడర్,స్కూల్ జోన్,రోడ్డు ఇరువైపులా మొక్కలు ఉంటాయి.కానీ గిరిజన ప్రాంతంలో ఈ హంగులు ఏమీ కనిపించటం లేదు.అరకు నుండి పాడేరు వరకు నిర్మాణ దశ పూర్తి చేసుకుంటున్న హైవే 516ఈ ని అనుకుని ఉన్న గ్రామాలకు కొన్ని చోట్ల తూ తూ మంత్రంగా డ్రైనేజీ వేసి సోలార్ లైట్స్ వెయ్యకుండా చేతులు దులుపుకున్నారు.పెద్దగరువు కొట్నాపల్లి,వంటి గ్రామాలలో వ్యాపార సముదాయం లేనప్పటికీ ఆ గ్రామాలలో రోడ్డు ఇరువైపులా పొడవైన డ్రైనేజీ తో పాటు సోలార్ లైట్స్ వేయటం జరుగుతుంది.మిగతా గ్రామలైనా అరుకు, దుంబ్రిగుడ,కించమండ కించమండ సంతబైలు గ్రామాలకు సోలార్ లై ట్స్ వేయకపోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి కించు మండ సోలార్ విద్యుత్ అమర్చేలా చర్యలు తీసుకోగలరని గ్రామస్తులు కోరుతున్నారు.





# జీసీసీ డీలర్స్ సమస్యను పరిష్కరిస్తా

## గౌరవ వేతనం కోసం కృషి చేస్తా

### జీసీసీ చైర్మన్ :కిడారి శ్రావణ్ కుమార్

దుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: జీసీసీ రేషన్ డీలర్స్ గోడు విన్నవించుకోవటం కోసం ఎన్నో ఏళ్లుగా జీసీసీ ఉన్నత అధికారులకు జీసీసీ చైర్మన్స్ లకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులకు అల్లూరి జిల్లా కలెక్టర్స్ కి పాదాలు అరిగేలా తిరిగి వినతి పత్రాలు ఇచ్చి ఇచ్చి విసుగు చెందిన జీసీసీ రేషన్ డీలర్స్ వారి గోడును ఎవరు పట్టించుకోని వైనం.ఉన్నత చదువు చదివి పరీక్ష రాసి ఇంటర్యూ ద్వారా వచ్చిన సరైన ఉపాధి లేదు. ఉన్న దాంట్లో సర్దుకొందాము అనుకొంటే చిల్లర కమిషన్, ఒక గౌరవ ప్రధమైన గౌరవేతనం లేదు. సమాజంలో గౌరవంగా బ్రతకటానికి అవకాశం లేదు అన్ని మారుతున్నాయి. రేట్లు పెరుగుతున్నాయి, ఉద్యోగులకు జీతాలు పెరుగుతున్నాయి. టెక్నాలజీ పెరిగిన. ఇప్పటికి కమిషన్ ఉండటం వల్ల రేషన్ డీలర్స్ కిఅన్యాయం జరుగుతుంది .జీసీసీ ఉద్యోగుల మాదిరిగా జీసీసీ డీలర్స్ కి కనీస వేతనం కలిపించాలని బుధవారం నాడు జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కి జీసీసీ అనుబంధ రేషన్ డీలర్స్ కలిసి వారి సమస్యలను వివరించగా సానుకూలంగా స్పందించి. మీ సమస్యను సీఎం దృష్టిలో తీసుకొని పోయి న్యాయం చేస్తాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వైకుంఠం, రవి, సంబమూర్తి, విక్రమ్ దేవ్, సునీల్, లచ్చన్న, కృష్ణం రాజు, కృష్ణారావు, పాల్గొన్నారు.

# బి. కింతాడలో చెరుకు తరలింపుపై వివాదం

## ఘర్షణకు దిగిన రైతులు

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : చెరకు తరలింపు విషయంలో వివాదం తలెత్తడంతో రైతులు బాహా బాహీకి దిగారు. మండలంలోని బోయిలకింతాడ చెరుకు కాటా దగ్గర గోవాడ చక్కెర కర్మాగార వ్యవసాయాధికారి సమక్షంలో ఈ ఘటన బుధవారం చోటు చేసుకుంది. రైతుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గోవాడ చక్కెర కర్మాగారానికి బోయిలకింతాడ కాటా దగ్గర నుంచి గతంలో లారీల్లో చెరుకు తరలించే వారు. ప్రస్తుతం కర్మాగారం నుంచి చెరకు లారీలు రాకపోవడంతో ప్రతి రోజు చెరకు తెచ్చిన ట్రాక్టర్లకు సీరియల్‌నంబర్లు కేటాయించి వాటిని కాటా వేసిన అనంతరం ఫ్యాక్టరీ నుంచి సమాచారం వచ్చిన వెంటనే చెరకు ట్రాక్టర్లను పంపిస్తున్నారు. మంగళవారం నాటికిబోయిలకింతడ కాటా దగ్గర 25 వరకు చెరకు ట్రాక్టర్లు ఉన్నాయి. కాటా దగ్గర పని చేస్తున్న సిబ్బంది వాటికి సీరియల్ నంబర్లు కేటాయించారు. మంగళవారంమధ్యాహ్నం నుంచి 10 ట్రాక్టర్ల చెరకుని పంపించాల్సిందిగా ఫ్యాక్టరీ నుంచి సమాచారం రావడంతో ముందుగా కేటాయించిన సీరియల్ నంబర్లు ప్రకారం రైతుల్ని కాటాసిబ్బంది చెరకు ట్రాక్టర్ల తూనిక వెయ్యడానికి పిలిచారు. ఆ సమయంలో సీరియల్ నంబర్లు పొందిన కొంత మంది లేకపోవడంతో సీరియల్ నబంర్లు పొందని మరికొంత మందిని వారి స్థానంలో పిలిచి వారి చెరకు ట్రాక్టర్లని తూనిక వేసి గోవాడ చక్కెర కర్మాగారానికి పంపించారు. ఈ విషయం తెలుసుకున్న ఓ రైతుసీరియల్లో ఉన్న తన ట్రాక్టరుని కాకుండా వేరే ట్రాక్టర్ని ఎలా పంపించారంటూ



కాటా సిబ్బందిని నిలదీశాడు దీనికి సమాధానం చెప్పేంత వరకు తన ట్రాక్టరునితూనిక కేంద్రం మీద నుంచి తీసేది లేదంటూ దానిపై ఉంచేశాడు. దీంతో వివాదం ముదరడంతో మంగళవారం సాయంత్రం నుంచి చక్కెర కర్మాగారానికి చెరకు సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం సమస్య పరిష్కారం కోసం బుధవారం ఉదయం ఫ్యాక్టరీ వ్యవసాయాధికారి కృష్ణమూర్తిని చెరకు కాటా దగ్గరికి పంపించింది. ఇరు వర్గాల రైతులతో పాటు కాటా సిబ్బందితో చర్చిస్తున్న సమయంలో ఇరు వర్గాల రైతులు ఒకరిపై ఒకరు వ్యక్తి గత దూషణలతోబాహాబాహీకి దిగారు. అక్కడున్న మిగతా రైతులు ఇరువర్గాల వారిని సముదాయించడంతో వివాదం సద్దుమణిగింది. యధావిధిగా చెరకు తరలింపు ప్రారంభమయ్యింది.

# మోడల్ స్కూల్ అండ్ కాలేజీ లో ఇంటర్మీడియట్ కు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి




చీడికాడ అస్త్రం ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము ప్రవేశమునకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటలక్ష్మి తెలిపారు. విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి.చీడికాడ మండల కేంద్రంలో గల ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల అండ్ కాలేజీలో 2024- 25 విద్య సంవత్సరమునకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఆన్లైన్ ద్వారా ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసి కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని ఓసి ,ఈ బి సి, అభ్యర్థులు 200 రూపాయలు, ఎస్సీ ఎస్టీ 150 రూపాయలు రుసుమును ఆన్లైన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో వారి 10వ తరగతిలో మెరిట్ మార్కులు ద్వారా అలాగే రిజర్వేషన్ పద్ధతి ద్వారా సీట్లు కేటాయింపు చేయడం జరుగుతుందని వెంకటలక్ష్మి పేర్కొన్నారు.

# 'సారా క్రయవిక్రయాలకు దూరంగా ఉండాలి





## నాటు సారా దృష్పభావంలా పై కళా జాత అవగాహన సదస్సు

### పాడేరు ఎక్సైజ్ శాఖ సీఐ,టి వి వి ఎస్ ఎన్ ఆచారి

హుకుంపేట అస్త్రం ప్రతినిధి: నాటుసారా తయారీ, క్రయ విక్రయాలకు దూరంగా ఉండాలని పాడేరు ఎక్సైజ్ సీఐ ఆచారి ప్రజలకు సూచించారు.నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం హుకుంపేట మండలం ఉప్ప ఎగువ గరుడ పల్లి గ్రామాలో గ్రామ సభలు నిర్వహించారు. కళాజాత ద్వారా నాటుసారాకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ కు, నాటుసారాకు దూరంగా ఉండాలని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సారా లేని గ్రామాలుగాతీర్చిదిద్దాలనిఅవగాహన కల్పించామన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాటు సారా తయారుచేసిన అమ్మిన ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఆంధ్రప్రదేశ్ను నాటు సారా రహితంగా తయారు చేసేందుకు ప్రారంభించిన నవోదయం- 2.0 కార్యక్రమాన్ని అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, మహిళ పోలీస్, గ్రామ సర్పంచులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# అనంతగిరిలో వైస్సార్సీపీ జెండా ఆవిష్కరణ

## ఘనంగా 15వ ఆవిర్భావ దినోత్సవం

**అనంతగిరి, అస్త్రం ప్రతినిధి:** వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనంతగిరి మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు కొర్రసూర్యనారాయణ, ఎంపీపీ శెట్టి నిలవేణి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రెగబోయిన స్వామి, పూర్వ జడ్పిటిసి గంగన్న దొర, వైస్ ఎంపీపీ జయవర్ధని, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాంగి అప్పారావు, మధుసూదన్, సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు ఆధ్వర్యంలో బుధవారం వైయస్సార్ పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ వైయస్సార్ ఆశయాల సాధన లక్ష్యంగా ఆవిర్భవించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నాటి నుంచి నేటి వరకు తమ భుజస్కందాలపై మోస్తున్న కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు నాయకులకి పార్టీకి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతగిరి మండల ఎంపీపీ మాట్లాడుతూ ఒక్కడితో మొదలై ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజల ఆశీస్సులతో శక్తివంతమైన రాజకీయ పార్టీగా ఎదిగిన వైఎస్ఆర్సిపి పార్టీ 15 వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని ఈ సుదీర్ఘకాలంలో పార్టీ నిరంతరం ప్రజలతోనే ఉంటుందన్నారు. వైఎస్ఆర్సిపి ప్రజల కోసం పనిచేస్తూనే ఉందని అధికారంలో ఉన్న ఐదేళ్లలో దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా "సంక్షేమం- అభివృద్ధిని" అందించిందని ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం సుస్థిర ఆర్థిక వృద్ధుని సాధించడం దేశంలోని రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. విలువలకు విశ్వసనీయతకు ప్రత్యేకంగా నిలిచిన పార్టీ పట్ల నమ్మకంతో విశ్వాసంతో క్షేత్రస్థాయి నుంచి కష్టపడి మరల పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

